## అభాగ్యులకు ఆపద్బాంధువు 'సీఎంఆర్‌ఎఫ్'

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



ఎల్‌వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల/ధరూర్, మే 16: ఆపద సమయంలో ఆపద్బాంధువుగా సీఎంఆర్‌ఎఫ్ ఆదుకుంటుందని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి పే ర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండలంలోని చాగదోణకు చెందిన కుమ్మరి చిన్నఉరుకుందుకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.లక్షా10వేల ఎల్‌వోసీని బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలు అనారోగ్యంబారిన పడి కార్పొరేట్ దవాఖానలో చికిత్స పొందిన అనంతరం ఆ బిల్లులను సీఎం సహాయనిధికి పంపితే ఆర్థిక సాయం అందుతుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జంబురామన్‌గౌ డ్, రమేశ్ నాయుడు, రాధాకృష్ణారెడ్డి, నర్సింహారెడ్డి, లక్ష్మీకాంతారెడ్డి, వీరేశ్, నజీర్, చిన్నయ్య, బతుకన్న, శేషన్న, రామకృష్ణ పాల్గొన్నారు. అలాగే ధరూరు మండలంలోని పారుచర్లలో సవారమ్మ మారెమ్మ కర్రెమ్మ ఆలయంలో నిర్వహించిన గ్రామ దేవర ఉత్సవాల్లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు బీఆర్‌ఎస్ నాయకులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రామన్‌గౌడ్, పోగుంట ఆలయ కమిటీ చైర్మన్ నాగర్‌దొడ్డి వెంకట్రామిరెడ్డి, నాయకులు హన్మంతునాయుడు, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటన్నగౌడ్, కృష్ణ, అంజిసాగర్, వీరారెడ్డి, హన్మంతు, వెంకటన్న పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి



విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

- కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

వనపర్తి, మే 16: ప్రభుత్వ హాస్టళ్లలో చదువుకొనే విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో షెడ్యూల్ కులాల వసతి గృహాల్లో చదువుకుంటూ పది, ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం పేద విద్యార్థుల ఉన్నత చదువులకు అనేక వసతులను కల్పిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇదే స్ఫూర్తితో ఇకముందు కూ డా విద్యారంగంలో తమ లక్ష్యసాధనకు కృషిచేయాలన్నారు. అనంతరం ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు బోకేలను అందించి శాలువా కప్పి అభినందించారు. కార్యక్రమంలో షెడ్యూల్డ్ కు లాల అభివృద్ధి అధికారి నుషిత, ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల పరిశీలన

ఎర్రవల్లి చౌరస్తా, మే 16 : మండలంలోని కోదండాపూర్ గ్రామంలోని ఎన్‌ఆర్‌జీఎస్ పనులను గురువారం కేంద్రబృందం సభ్యులు ఎస్‌డీఈసీడబ్ల్యూసీ నాగరాజు, సైంటిస్ట్ యాదయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలోని జీపీ కార్యాలయం, ఇంకుడు గుంతలు, పల్లెప్రకృతివనం, నర్సరీ, బావులు, వాటర్‌సోర్స్ పనులను పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో న ర్సింగరావు, ఎంపీడీవో అజార్ మోహినుద్దీన్, ఎంపీవో భాస్కర్, టీఏలు కృష్ణ, శివజ్యోతి, కార్యదర్శి రాధిక పాల్గొన్నారు.

## దళితవాడల అభివృద్ధిపై వివక్ష తగదు

అమరచింత, మే 16: దళితవాడల అభివృద్ధిపై మున్సిపల్ పాలకవర్గం, అధికారులు నిర్లక్ష్యం చూపడం తగదని, మూడేండ్ల కిందట చేపట్టిన డ్రైనేజీలకు సంబంధించి ఇప్పటికీ బిల్లులు చేయడంలో నిర్లక్ష్యం చూపడం దళితవాడలపై వివక్ష చూపడమేనని మున్సిపల్ కౌన్సిలర్ లావణ్య, బీజేపీ నేత ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు గురువారం అమరచింత మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ నూరుల్‌నదీమ్‌ను కలిసి రెండో వార్డులో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల నుంచి పనులు చేపట్టి బిల్లులు రాక ఇబ్బంది పడుతున్నామని పేర్కొన్నారు. పనులు చేసి ఏండ్లు గడుస్తున్నా గతంలో పని చేసిన అధికారులు సబ్‌ప్లాన్ నిధులను మిగతా అవసరాలకు దారి మళ్లించి తమను ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు బిల్లులను చెల్లించి దళితవాడల అభివృద్ధికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు

Before the Hon'ble Arbitrator /
Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.156 of 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS
Br.Mahabubnagar. ...Disputant
And
V. Vanaja and others ...Opponents
NOTICE
To
4) S. Ramesh Goud S/o S.Baghavanthu Goud, aged 39 years, Occ: Hostel Welfare Officer, O/o Govt. B.C Boys Hostel at Gopalpet (V&M), Wanaparthy (D), R/o H.No.1-84, Vengalaipally (V), Pangal (M), Wanaparthy (D). ...Opponents
Claim for Recovery of Rs. 15,88,882/- (Rupees of Fifteen lakhs eighty eight thousand eight hundred eighty two only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Maha bubnagar on **25-05-2024** at **11-30 A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
**S. MALLA REDDY** Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

Government of India, Ministry of Home Affairs, Sashastra Seema Bal, Office of the Commandant, 49th Bn, SSB, Pilibhit, P.O-Lalaurikhera, P.S-Jahanabad, District-Pilibhit (U.P)-262001. (Mobile No- 9412081826). E-Mail ID- comdt-49ssb@gov.in
No. PF/30592/CT(GD)/K/Mabasha/49 Bn/SSB/PBT/23/10288-312 dated-16/05/2024
To,
Regt. No.-210730592 (UIN-12111198) CT(GD) K.Mabasha S/o Lt. K. Mahammed, Village - Chinna Tandra Padu, (House No.2-52), PO- Uppala Camp, PS- Ieeja, Dist- Jogulamba Gadwal, State- Telangana, PIN-509135,
**Show cause notice under Rule-21 of SSB Rules-2009**
Whereas, while posted in 49th Bn SSB Pilibhit (U.P.) you Regt. No.-210730592 (UIN-12111198) CT(GD) K.Mabasha were granted 15 days Casual Leave w.e.f.15/01/2024 to 03/02/2024 with permission to avail Sunday on 14/01/2024, 21/01/2024, 28/01/2024, 04/02/2024, RH on 17/01/2024, 25/01/2024 and GH on 26/01/2024 and after expiry of the granted leave you are overstaying from leave wef. 04/02/2024 (AN) without prior permission of competent authority.
2. Whereas, a letter has been issued vide letter No. 3535-40 dtd- 13.02.2024 & No. 4137-42 dtd-23.02.2024 at your home/leave address with direction to join your duties but you failed to report in 49th Bn SSB Pilibhit (U.P.).
3 Whereas, you are absenting yourself without leave since three months without sufficient cause and have not reported to 49th Bn SSB Pilibhit despite reminders.
4. Whereas, the Court of Inquiry under section- 74 of the SSB Act was conducted to enquire into the aforesaid absence and the said Inquiry declared your said absence as unauthorized.
5. Whereas, Apprehension roll was issued to concerned Police authority to apprehend you vide letter No. 7542-43 dtd-05/04/2024 & No-8138-39 dated-13/04/2024. You have not reported for duty after the said declaration by the Court of Inquiry and also not surrendered or apprehended by the Police as such you are Deemed to be a Deserter within the ambit of Section 74 of the said Act vide letter No. 8706-29 dtd-22.04.2024 and the said offence is punishable under SSB Act 2007.
6. Whereas, in the facts and circumstances of the case, the undersigned is satisfied that your trial by Force Court for the said offence of desertion under the SSB Act is inexpedient and impracticable, and is of the tentative opinion that your further retention in the service is undesirable.
7. And whereas, a copy of the Court of Inquiry referred to in para-4 above containing statements of witnesses, and nature of allegations are annexed hereto as Annexure-I.
8. In view of the above, you are hereby called upon to submit in writing your explanation and defence in respect of above allegation(s) by 30/05/2024 (i.e 15 days of issuance of this letter) as to why action to dismiss or remove you tentatively from service for said mis-conduct should not be initiated against you under Rule-21 of the SSB Rules 2009. In case, you fail to file any reply within the stipulated period, it shall be presumed that you have nothing to put forth in your defence and action to terminate your services as proposed above within the ambit of SSB Rule-21 shall be initiated against you ex-parte.

# వచ్చే ఏడాదైనా మెరుగైన ఉత్తీర్ణత సాధించాలి

- జోగులాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల, మే 16: వచ్చే విద్యాసంవత్సరమైనా పదో తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించాలని విద్యాశాఖ అధికారులకు కలెక్టర్ సంతోష్ ఆదేశించారు. పదోతరగతి ఫలితాలు, వచ్చే విద్యాసంవత్సరం విద్యాశాఖ ప్రణాళికా అంశాలపై గురువారం కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పది ఫలితాల్లో మన జిల్లా రాష్ట్రంలో చివరి నుంచి రెండో స్థానంలో ఉండడం సరికాదన్నారు. మంచి ఫలితాలు సాధించకపోవడానికి కారణం ఏమిటని ప్రశ్నించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ.. జిల్లాలో విద్యార్థుల హాజరు శాతం తగ్గుతుందని, కొన్ని పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్ల కొరత వేధిస్తుందని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. పరీక్షలకు ముందు పదో తరగతి విద్యార్థులపై పర్యవేక్షణ చేసేందుకు కొంతమంది ప్రత్యేకాధికారులను నియమించినప్పటికీ వారికి ఎక్కువ పాఠశాలలు అప్పగించడంతో కొంత సమస్య వచ్చిందన్నారు. అందుకు కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ విద్యా సంవత్సరం జూన్‌లోనే జిల్లా స్థాయి అధికారులను ప్రతి మండలంలో ఆయా పాఠశాలలకు ప్రత్యేకాధికారులుగా నియమించనున్నట్లు చెప్పారు. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకు అవసరమైతే ఎన్జీవోల సహకారం తీసుకోవాలని, ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అయిన ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవడానికి కారణాలు ఏంటో విశ్లేషించాలని, సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకెళ్లాలని చెప్పారు. బడిబయటి పిల్లలందరూ తప్పకుండా పాఠశాలల్లో చదువుకునేలా పోలీస్‌శాఖ, బాలల సంరక్షణ విభాగం వారి సహకారం తీసుకోవాలన్నారు. ఇక నుంచి ప్రతినెలా ఆయా పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని క్రమం తప్పకుండా తమకు పంపించాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో ఉండి చదువుకునే విద్యార్థులపైనా ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు సకాలంలో అందజేయాలన్నారు. సమీక్షా సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఇందిర, విద్యాశాఖ అధికారులు శ్వేతాప్రియదర్శిని, శ్రీనివాసులు, ప్రతాప్‌రెడ్డి, హంపయ్య, ఎస్తేర్‌రాణి, మండల విద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.



విద్యాశాఖ అధికారులతో మాట్లాడుతున్న జోగులాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

# పరిశుభ్రతతోనే వ్యాధుల నివారణ

- డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్
- జాతీయ డెంగీ నివారణ దినోత్సవ ర్యాలీ



వనపర్తిలో అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్

వనపర్తి, మే 16 : పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులను నివారించవచ్చని డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో జాతీయ డెంగీ నివారణ దినోత్సవాని పురస్కరించుకొని నిర్వహించిన ర్యాలీని డీఎంహెచ్‌వో జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డెంగీ దరిచేరకుండా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంటి పరిసరాలతోపాటు ఇంట్లో కూడా ఎలాంటి నీరు నిల్వ, కొబ్బరి చిప్పలు, పాత టైర్లల్లో నీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కూలర్లు వాడే వారు ఎప్పటికప్పుడు అందులో నీటిని మారుస్తూ శుభ్రపర్చుకోవాలన్నారు. పగటిపూట కుట్టే దోమల వల్ల డెంగీ వచ్చే ప్రమాదం ఉంటుందన్నారు. అందుకే వైద్యారోగ్య శాఖ సూచించే జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాసులు, వైద్యారోగ్యశాఖ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, నర్సింగ్ కళాశాల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

### వ్యాధుల నివారణకు కృషి చేయాలి : ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో శశికళ

గద్వాలటౌన్, మే 16: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం బాగుంటుందన్న విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో శశికళ అన్నారు. జాతీయ డెంగీ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో ర్యాలీని జెండాఊపి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఒక దోమకాటు అనేక రోగాలకు కారకంగా నిలుస్తుందన్నారు. నీటినిల్వ ప్రాంతాల్లోనే డెంగీ దోమలు పెరుగుతాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. దోమల వల్లే ప్రబలే రోగాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు స్రవంతి, రాజు, సీహెచ్‌వో రామకృష్ణ, శివన్న, సూపర్‌వైజర్స్, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గద్వాలలో ర్యాలీని ప్రారంభిస్తున్న ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో



మదనాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది

### ఖిల్లాఘణపురం మండలంలో..

ఖిల్లాఘణపురం, మే 16: ప్రజలందరి భాగస్వామ్యం, సహకారంతోనే డెంగీ నివారణ సాధ్యమని పీహెచ్‌సీ వైద్యుడు ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం జాతీయ డెంగీ నివారణ దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బందితో కలిసి మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించి, ఇంట్లో నీటి నిల్వపాత్రలను శుభ్రం చేసుకోవాలన్నారు. డెంగీ వస్తే రక్త కణాలు తగ్గిపోతాయని, అందువల్ల వ్యాధికి గురికాకుండా దోమల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు చంద్రశేఖర్, జ్యోతి, పీహెచ్‌ఎన్ కామాక్షి, ఎంపీహెచ్‌ఈవో నర్సింహులు, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

### పెద్దమందడి మండలంలో..

పెద్దమందడి, మే 16: వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో వ్యాధులు ధరిచేరవని మండల వైద్యాధికారి వీణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో జాతీయ డెంగీ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకుంటే 90శాతం రోగాలబారినుంచి మనల్ని మనం రక్షించుకోవచ్చని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు రోగాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తు వాటి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఓంప్రకాశ్, సునీత, వైద్యసిబ్బంది తదితరులు ఉన్నారు.



ఆత్మకూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

### డెంగీని నివారిద్దాం

మదనాపురం, మే 16: డెంగీని సమూలంగా నివారిద్దామని పీహెచ్‌సీ వైద్యురాలు భవానీరెడ్డి అన్నారు. జాతీయ డెంగీ నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని ప్రధాన రోడ్లపై వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యురాలు మాట్లాడుతూ.. డెంగీ నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆరోగ్య సూపర్‌వైజర్ ప్రమీల, పీహెచ్‌సీ సిబ్బంది సురేశ్, విజయ్, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### పెబ్బేరు మండలంలో..

పెబ్బేరు, మే 16: జాతీయ డెంగీ నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం పెబ్బేరులో వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని వైద్య సిబ్బంది నినాదాలు చేశారు. కార్యక్రమంలో వైద్యులు సుధారాణి, ఝాన్సీరాణి, భారతి, సిబ్బంది సూర్యనారాయణ, స్వరూపరాణి, రాజశేఖర్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

### గోపాల్‌పేట మండలంలో..

గోపాల్‌పేట, మే 16: జాతీయ డెంగీ నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం గోపాల్‌పేట, రేవల్లి మండల కేంద్రంలో వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు అవగాహన ర్యాలీ నిర్వహించారు. డెంగీ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ క్లెవిన్ మార్క్, సీహెచ్‌వో సిద్ధగౌడ్, సూపర్‌వైజర్స్ సుచిత్ర, కౌసల్య ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

### దోమల నియంత్రణతోనే డెంగీ నివారణ

ఆత్మకూరు, మే 16: దోమల నియంత్రణతోనే డెంగీ నివారణ సాధ్యమని వైద్యాధికారి శరత్‌కుమార్ అన్నారు. గురువారం జాతీయ డెంగీ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తిప్పడంపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సర్కారు దవాఖాన నుంచి గాంధీచౌక్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దోమలు పుట్టకుండా చేస్తేనే డెంగీని నివారించగలమన్నారు. వర్షపు నీరు ఇండ్ల పరిసరాల్లో నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో హోమియోపతి వైద్యాధికారి గీత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సురేశ్‌కుమార్, హెల్త్ సూపర్‌వైజర్ సురేందర్‌గౌడ్, ఆరోగ్య, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

### కొత్తకోట మండలంలో..

కొత్తకోట, మే 16: డెంగీపై అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి శ్రీనివాసులు అన్నారు. గురువారం పట్టణంలో మండల కేంద్రంలో డెంగీ నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ.. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కువగా నీరునిల్వ ఉండకుండా చూసుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది నందకిశోర్ తదితరులు పాల్గొన్నారు.

### పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్, మే 16: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని డెంగీని అరికడుదామని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామయ్య, డాక్టర్ నాగరాజు అన్నారు. జాతీయ డెంగీ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాంచందర్, మదన్‌గోపాల్, మధుబాబు, నర్సమ్మ, నాగేశ్వరి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ది కప్పదాటు వైఖరి



తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న గట్టు బీఆర్‌ఎస్ నాయకులు

గట్టు, మే 16: ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను ఎత్తివేయడానికి కాంగ్రెస్ కప్పదాటు వైఖరిని ప్రదర్శిస్తోందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి ఆరోపించారు. అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలని కోరుతూ బీఆర్‌ఎస్ నాయకులు స్థానిక తాసీల్దార్ సరితాదేవికి వినతిపత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. అధికారంలోకి రాకముందు ఎన్నో వాగ్దానాలు ఇచ్చిన కాంగ్రెస్ వంద రోజులు దాటినాకూడ వాటిని అమలు చేయలేక చతికిల పడిపోయిందని ఎద్దేవా చేశారు. అన్నిరకాల వడ్లను కొనుగోలు చేస్తామని మాట ఇచ్చిన సర్కారు ఇప్పుడు సన్నవడ్లనే ఖరీదు చేస్తామని చెబుతుండడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ క్యామ వెంకటేశ్, మాజీ సర్పంచ్ మోహన్‌గౌడ్, నాయకులు వీరేశ్‌స్వామి, రామునాయుడు, రాజుగౌడ, బజారి, వెంకటేశ్, భాస్కర్, చిట్టయ్య, రంగస్వామి, వీరభద్రప్ప, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

### మల్దకల్ మండల కేంద్రంలో..

మల్దకల్, మే 16 : రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నో పథకాలను ఆశచూపి అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా ప్రజలను వచించిందని బీఆర్‌ఎస్ నాయకులు పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆదేశాలతో మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు గురువారం తాసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రం రెవెన్యూ అధికారికి అందజేశారు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మల్దకల్‌లో వినతి పత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

పెబ్బేరు, మే 16: విద్యుదాఘాతంతో వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని కంచిరావుపల్లిలో చోటుచేసుకున్నది. ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి కథనం ప్రకారం.. గ్రామ సమీపంలోని స్నేహ ఫామ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో బంగి నర్సింహ(35) ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం ఆయన మరమ్మతుల నిమిత్తం విద్యుత్ స్తంభం ఎక్కి పని చేస్తుండగా షాక్‌కు గురై కిందపడి మృతిచెందాడు. మృతుడు ఎర్రవల్లి మండలం పుటాన్‌దొడ్డికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. భార్య పల్లవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఉరుములతో కూడిన వర్షం

మల్దకల్, మే 16: మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో గురువారం ఉరుములతో కూడిన వర్షం కురిసింది. దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షంతో రైతులు దుక్కి దున్నడం మొదలు పెట్టే అవకాశం ఉంటుందన్నారు. ఇలాగే మరో వర్షం కురిస్తే సీడు విత్తనాలు పెట్టేందుకు రైతులు సిద్ధమవుతున్నారు.

## వంతెన పనుల పరిశీలన

అయిజ, మే 16 : పట్టణంలో నిర్మాణంలో ఉన్న హైలెవల్ వంతెన పనులను అయిజ అఖిల పక్ష కమిటీ నాయకులు గురువారం పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును పరిశీలించి అధికారులతో మాట్లాడారు. వానకాలం వస్తున్న వేళ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వంతెన అప్రోచ్ రోడ్డు పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో అఖిల పక్ష కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## కార్మికుల వేతనాలు చెల్లించాలి

వనపర్తి, మే 16: అసంఘటిత రంగంలో లక్షలాదిమంది కార్మికులకు వేతనాల చెల్లింపులో యాజమాన్యాలు తీవ్రమైన శ్రమ దోపిడీకి గురిచేస్తున్నారని మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సురేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం జిల్లా దవాఖానలో పనిచేస్తున్న కాంట్రాక్టర్ వర్కర్స్ వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సూపరింటెండెంట్ రంగారావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం కార్మిక నేత సురేశ్ మాట్లాడారు. అంతకుముందు కార్మికుడు బాలరాజు మృతిపై సంతాపం వ్యక్తం చేస్తూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీను, నర్సింహ, స్వామి, కుమార్, మహేశ్, షాబాజ్, ఉదయ్, మణికంఠ, ఆనంద్, శ్రీకాంత్, అశోక్, కళావతి, ఇందిర, శకుంతల, గోవిందమ్మ, భాగ్యమ్మ, పద్మ, కాళేశ్వరమ్మ, రాములమ్మ, మంజుల పాల్గొన్నారు.

## వ్యక్తిపై దాడి : కేసు నమోదు

రాజోళి, మే16: పొలం తగాదాలో కేసు నమోదు చేసినట్లు ఎస్సై జగదీశ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మండలంలోని పెద్ద ధన్వాడ గ్రామానికి చెందిన మహేశ్ కొన్ని రోజులుగా నందికోట్కూర్ మండలంలో నివసిస్తున్నాడు. ఆయనకు పెద్ద ధన్వాడలో 4ఎకరాల సాగు భూమి ఉండగా దానిని కౌలుకు ఇచ్చేందుకు పూనుకున్నాడు. అయితే మహేశ్ బాబాయి చిన్న శేషిరెడ్డి తన కొడుకులు వీరేశ్, వెంకట్రాముడుతో కలిసి తమకే కౌలుకు ఇవ్వాలని తరచూ గొడవ చేసేవాడు. అయితే ఈనెల 14వతేదీ గ్రామంలో శుభకార్యం ఉండగా గ్రామానికి వచ్చిన మహేశ్‌పై చిన్న శేషిరెడ్డి తన కుమారులతో కలిసి కర్రతో దాడి చే యగా మహేశ్ తలకు బలమైన గాయమైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## కళాశాలలు ఏర్పాటు చేయాలి

రాజోళి, మే16: మండలకేంద్రంలో డిగ్రీ, జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలంటూ కాలేజీ సాధన సమితి సభ్యులు మంత్రులు, సంబంధిత అధికారులను కలిశారు. గురువారం హైదరాబాద్‌లోఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, తెలంగాణ విద్యాశాఖ కార్యదర్శి బుర్ర వెంకటేశంను మర్యాదపూర్వకంగా కలిసి కళాశాలలు ఏర్పాటు చేయాలని వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీకోఆప్షన్ సభ్యులు నిషా క్, కాలేజీ సాధన సమితి కన్వీనర్ ఈశ్వరయ్య, మాదన్న, అశోక్ పాల్గొన్నారు.

## వాయిదా పడిన బీడీ కార్మికుల చర్చలు

అమరచింత, మే 16: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న బీడీ కార్మికుల కూలీ రేట్ల పెంపునకు సంబంధించి గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో యాజమానులతో కార్మిక సంఘాల నాయకులు జరిపిన చర్చలు మూడోసారి వాయిదా పడ్డాయని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర నాయకులు అరుణ్‌కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. రెండేండ్ల కిందట బీడీ కార్మికుల కూలీ రేట్లను పెంచిన యాజమానులు మార్చి 31తో ముగియగా.. రెండు నెలల ముందు నుంచే బీడీ కార్మికుల కూలీ రేట్లను పెంచాలని యాజమానలకు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె నోటీసులు ఇచ్చారు. ఈనెల 25వ తేదీన చర్చలు జరిపేందుకు యాజమానులు సమయం అడిగారని తెలిపారు. చర్చల్లో కార్మిక సంఘాల నాయకులు తిరుపతిరెడ్డి, మహెమూద్, ప్రభుదాస్, అబ్రహం ఉన్నారు.

## టాటా ఏస్ వాహనం బోల్తా : పలువురికి గాయాలు

అయిజ, మే16 : అదుపుతప్పి టాటా ఏస్ వాహనం బోల్తా పడిన ప్రమాదంలో పలువురికి గాయాలైన ఘటన అయిజ పట్టణానికి సమీపంలోని గద్వాల రోడ్డులో గురువారం చోటు చేసుకున్నది. హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసాచారి కథనం మేరకు.. అయిజ పట్టణంలోని కమతంపేట, కాశమ్మపేట కాలనీకి చెందిన 30మంది కూలీలను గురువారం టాటా ఏస్ వాహనంలో డ్రైవర్ వెంకటేశ్ ఎక్కించుకుని కట్టకింద తిమ్మప్పస్వామి ఆలయ సమీపంలోని పంట పొలానికి తీసుకెళ్తున్నాడు. ఎస్సార్ పెట్రోల్ పంపు సమీపంలో ఓవర్ స్పీడ్‌తో వెళ్తుండగా అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో వాహనంలోని కూలీలు కింద పడిపోయారు. కూలీల చేతులు, కాళ్లు, తలలకు బలమైన గాయాలయ్యాయి. రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు క్షతగాత్రులను సమీపంలోని ప్రైవేట్ దవాఖానకు తరలించి ప్రథమ చికిత్స అందించారు. తీవ్ర గాయాలైన 9మందిని మెరుగైన చికిత్సకు కర్నూల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. తీవ్ర గాయాలైన వారిలో జయమ్మ, సరోజమ్మ, ముష్టి సరోజమ్మ, జానకమ్మ, బాయికాటి సరోజమ్మ తదితరులు ఉన్నారు. మరో 11మందికి అయిజలో చికిత్స అందించినట్లు కానిస్టేబుల్ తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## క్షతగాత్రులకు పరామర్శ

అయిజ, మే 16 : పట్టణానికి సమీపంలో బోల్తాపడి గాయాలైన క్షతగాత్రులను అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు పరామర్శించారు. గురువారం కర్నూల్ పట్టణంలోని ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్న బాధితులను స్థానికి బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే పరామర్శించి ధైర్యం చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే డాక్టర్లను ఆదేశించారు. బాధితులకు అండగా నిలుస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మల్లిఖార్జున్‌రెడ్డి, మురళి తదితరులు ఉన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి టౌన్, మే 16: 2024–25 విద్యా సంవత్సరానికిగానూ నేషనల్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ స్కీం కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి శ్రీనివాస్ గురువారం ప్రకటనలో తెలిపారు. గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ ఓవర్సీస్ స్కీం కోసం అర్హులైన ఎస్టీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మాస్టర్స్, పీహెచ్‌డీ రిసెర్చ్ ప్రోగ్రాం కోసం విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే వారికి కేంద్ర ప్రభుత్వం (ఎన్‌వోఎస్) స్కాలర్‌షిప్‌ను అందిస్తుందని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 31 వరకు overseas.tribal.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.